ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023





ఖాదీ కార్మికురాలితో ముచ్చటించిన ప్రధాని

పొందూరు : ఢిల్లీలోని ఎర్రకోటలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం అందుకున్న పొందూరు పట్టణానికి చెందిన 76 ఏళ్ల వడుకు ఖాదీ కార్మికురాలు జల్లేపల్లి కాంతమ్మ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కాసేపు ముచ్చటించారు. ప్రత్యేక గ్యాలరీలో కూర్చున్న సమయంలో ఆమె వద్దకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి అక్కడి అధికారులు ఆమెను పరిచయం చేశారు. ఆమెను ప్రధాని ఆప్యాయంగా పలకరించి పొందూరు ఖాదీ ప్రత్యేకతపై ముచ్చటించారు.

పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి

- రూ.1170 కోట్లతో నాలుగు భారీ, మధ్యతరహా పరిశ్రమలు
- నెలాఖరు నాటికి ఉద్దానం గ్రామాలకు రక్షిత మంచినీరు
- డిసెంబర్ నాటికి వంశధార హైలెవల్ కెనాల్ పనులు పూర్తి
- 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి / అర్బన్

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సాహం కల్పిస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన పెరేడ్‌లో సాయుధ దళాలు, పోలీసులు, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిని సూచించే శకటాలను తిలకించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి ప్రసంగిస్తూ వలసల నివారణ, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రూ.1170 కోట్ల పెట్టుబడితో నాలుగు భారీ, మధ్యతరహా పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. వీటి నిర్మాణం పూర్తయితే 1500 మందికి జిల్లాలో ఉపాధి లభిస్తుందన్నారు. 2022-23 సంవత్సరంలో రూ.292.61 కోట్లతో 2,988 పరిశ్రమలు ఏర్పాటు చేసి 13,651 మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.112.22 కోట్ల రూపాయల పెట్టుబడితో 862 ఎంఎస్‌ఎంఇలు ఏర్పాటు చేసి 3,505 మందికి ఉపాధి కల్పించామని తెలిపారు.



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

ఖరీఫ్‌లో 8 లక్షల టన్నుల ధాన్యం అంచనా

రైతు భరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్‌లో ఇప్పటివరకు 34,174 క్వింటాళ్ల విత్తనాలను రూ.4.01 కోట్ల రాయితీపై రైతులకు పంపిణీ చేశామని, 15,810 మెట్రిక్ టన్నుల ఎరువులను అందించామని తెలిపారు. 2022-23లో 618 రైతుభరోసా కేంద్రాల ద్వారా 5,40,850 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేశామని, రాష్ట్రస్థాయిలో స్థాయిలో ధాన్యం కొనుగోలులో జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వ్యవసాయాధికారులు, సివిల్ సప్లయ్స్ అధికారులను అభినందించారు. ఈ ఖరీఫ్‌లో సుమారు ఎనిమిది లక్షల టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేశామని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

డిసెంబర్‌కు హైలెవల్ కెనాల్ పూర్తి

జిల్లాలో పుష్కలంగా ఉన్న జలవనరులను వినియోగించుకోవడం ద్వారా ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేయవచ్చన్నారు. జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులైన వంశధార హైలెవల్ కెనాల్, ఆఫ్‌షోర్ తదితర ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో చేర్చామని చెప్పారు. వంశధార ప్రాజెక్టు పనులు 92 శాతం, వంశధార, నాగావళి నదుల అనుసంధానం (హైలెవల్ కెనాల్) పనులు 80 శాతం చేశామని తెలిపారు. హిరమండలం రిజర్వాయర్, హైలెవల్ కెనాల్ పనులను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రారంభించనున్నామని తెలిపారు.

నెలాఖరుకు ఉద్దానం గ్రామాలకు తాగునీరు

ఉద్దానం కిడ్నీ వ్యాధుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం రూ.700 కోట్లతో పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. పథకం పూర్తి చేసి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ఏడు మండలాల పరిధిలోని 807 గ్రామాలకు రక్షిత తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశామని తెలిపారు. ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించామని, ఈ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఏడాదిలోగా అందుబాటులోకి కిడ్నీ రీసెర్చ్ సెంటర్

పలాసలో రూ.50 కోట్లతో కిడ్నీ పరిశోధనా కేంద్రం, డయాలసిస్ యూనిట్లను నిర్మిస్తున్నామని, పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. జిల్లాలో 535 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణాలకు రూ.93.62 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. పిహెచ్‌సిల ఫేజ్-1లో భాగంగా 9 కొత్త భవనాలకు రూ.16.32 కోట్లు, ఫేజ్-2లో ఐదు పిహెచ్‌సిలకు రూ.11.80 కోట్ల మంజూరు చేశామని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో ఉన్నాయని చెప్పారు. వీటితోపాటు 57 పిహెచ్‌సిల పటిష్ఠ మరమ్మతులకు రూ.23 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆధునీకరణకు రూ.150 కోట్లు, వైద్య కళాశాల అప్‌గ్రేడ్‌కు రూ.60 కోట్లను మంజూరు చేశామన్నారు.



త్వరలో ఫిషింగ్ హార్బర్ పనులు

ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం సముద్రతీరంలో రూ.365.81 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ఫిషింగ్ హార్బర్ పనుల డిజైన్ ప్రక్రియ జరుగుతోందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తయితే 3,840 మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్ళపేట వద్ద రూ.14 కోట్లతో ఫిషింగ్ జెట్టీల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.



సమర్థవంతంగా 'ఉపాధి' అమలు

జిల్లాలో ఉపాధి హామీ కింద పెద్దఎత్తున పనులను చేపడుతున్నామని వెల్లడించారు. 2023-24లో కూలీలకు పనిదినాలు కల్పించడంతో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 3.22 లక్షల కుటుంబాలకు పనుల కల్పనలో, ఈనెల 8వ తేదీ వరకు రూ.497.33 కోట్లు ఖర్చు చేసి ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు

జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు

జల జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో 5,38,658 గృహాలకు తాగునీరందించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఇప్పటివరకు 1,70,354 ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. 2,254 గ్రామాలకు రూ.477.76 కోట్లు మంజూరు చేశామని, రెండో దశలో 2,539 పనులకు రూ.1024.46 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. 784 జగనన్న హౌసింగ్ కాలనీలకు రూ.103.46 కోట్లు, గడప గడపకు మన ప్రభుత్వంలో రూ.18.02 కోట్లు చేశామని చెప్పారు. జిల్లాకు 75,840 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 69,935 గృహాల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రస్థాయిలో జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు.

సమరయోధులకు సత్కారం

కోటబొమ్మాళి మండలం తిలారుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు అప్పలరామయ్య భార్య అప్పలనరసమ్మను ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి జి.ఆర్ రాధికతో కలిసి సత్కరించారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, గొర్లె కిరణ్ కుమార్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఒ మురళీకృష్ణ, ఆర్‌డిఒ బి.శాంతి, తూర్పుకాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, డిసిసిబి అధ్యక్షులు కె.రాజేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు

జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసేలా పలు శాఖల ఆధ్వర్యాన 18 శకటాలను ప్రదర్శించారు. ఆ శాఖలకు చెందిన పథకాలకు సంబంధించిన ఆకృతులతో అలంకరించిన శకటాలు ఆకర్షణగా నిలిచాయి. పౌర సరఫరాల శాఖ శకటానికి ప్రథమ స్థానం, గృహ నిర్మాణశాఖ శకటానికి ద్వితీయ స్థానం, డిఆర్‌డిఎ శకటం తృతీయ స్థానం దక్కించుకున్నాయి.



ప్రథమ బహుమతి పొందిన పౌరసరఫరాల శాఖ శకటం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహూతులను అలరించాయి. దేశభక్తిని ప్రతిబింబించేలా చిన్నారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. త్రివర్ణ పతాకాన్ని వర్ణిస్తూ న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు నృత్యం చేసి మొదటి స్థానంలో నిలిచారు. గార కెజిబివి విద్యార్థులకు వందేమాతం గీతానికి ద్వితీయ బహుమతి, టిపిఎంహెచ్ స్కూల్ విద్యార్థులు శ్రీకాకుళం వైభవంపై ప్రదర్శనకు తృతీయ స్థానం లభించింది. వారితోపాటు సంప్రదాయం గురుకులం, ఆర్‌సిఎం లయోల, లావేరు కెజిబివి, పెద్దపాడు బిఆర్ అంబేద్కర్ గురుకులం, ఐటిడిఎ పోస్ట్‌మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ థింసా నృత్యాన్ని ప్రదర్శించారు.



ప్రథమ బహుమతి పొందిన నృత్య ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యుత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 269 మందికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశంసాపత్రాలను అందజేశారు.



ఢిల్లీశ్వరరావు, చక్రవర్తి, రవికుమార్, ఎన్.గణపతి
ఎన్.శంకరరావు, డి.రాజేంద్ర, అమర్‌నాథ్, ఆంజనేయులు



జెడ్‌పి సిఇఒ వెంకట్రామన్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి బొత్స



గుప్త, వి.వి.ఎస్ దొర, పూర్ణచంద్రరావు, నర్సింగరావు, మురళీకృష్ణ, ఉపేంద్రరావు, వేణుగోపాల్, రాము, లలితారాణి, విశ్వేశ్వరరావు
మోహనరావు, మల్లేశ్వరరావు, రమణి, శరణ్య, మణమ్మ, శివకోటి గీత, సిహెచ్.సురేష్, శ్యామలరావు, సుజాత, ప్రసాద్
శ్రీనివాసరావు, గేదెల వెంకటేష్, యడ్ల అనిల్, శేఖరరావు, శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి, సంతోష్‌కుమార్, రామారావు, రాంబాబు, రమణాచారి
తేజేష్‌కుమార్, విక్రమ్, తవిటిరాజు, సత్యం, మహంతి, కృష్ణారావు, లక్ష్మణరావు, శ్రీనివాసరెడ్డి, జగదీశ్వరరావు, రామేశ్వరరావు
రామశివాజీ, బి.శ్రీహరి, మధుసూధనరావు, ఆశాలత, పి.సూర్యం, సింహాచలం, అప్పలస్వామి, భార్గవి, దుర్గారావు, కృష్ణవేణి
సోమశేఖర్, సన్యాసినాయుడు, కళ్యాణ చక్రవర్తి, జానకిరామయ్య, రవికుమార్, సోమేశ్వరరావు, శేషగిరిరావు, రవికుమార్, సుబ్రహ్మణ్యం, సమతారాణి
యుగంధర్, శ్రీనివాసరావు, డా.మేఘన, సోమేశ్వరరావు, కృష్ణవేణి, నవీన్‌కుమార్, కె.తవుడు, సాయిరాం

'చలో విజయవాడ'కు వెళ్లొద్దు

సిపిఎం, సిఐటియు నాయకులకు పోలీసుల నోటీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యాన ఈనెల 17వ తేదీన చేపడుతున్న 'చలో విజయవాడ'కు వెళ్లొద్దని సిపిఎం, సిఐటియు నాయకులు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశముందని పేర్కొంటూ యు/ఎస్ 149 సిఆర్‌పిసి 1973 నోటీసును శ్రీకాకుళంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, టెక్కలిలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులతో చర్చించి మెరుగైన పిఆర్‌సి ఇవ్వకుండా, అందుకోసం ఉద్యమిస్తున్న నాయకులకు నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరన్నారు. ఉద్యమాలపై నిర్బంధాలు ప్రయోగిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ఇవ్వాలని, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.



గోవిందరావుకు నోటీసు అందజేస్తున్న పోలీస్

కొంగరాంలో కలకలం

- తోటలో యువతి మృతదేహం
- హత్య, ఆత్మహత్యా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఎచ్చెర్ల మండలం కొంగరాం తోటల్లో గుర్తు తెలియని యువతి మృతదేహం మంగళవారం లభ్యమైంది. నోటి నుంచి నురగలు కక్కుతూ ఉన్నట్లుగా కనిపించింది. గ్రామానికి చెందిన స్థానికులు మృతదేహాన్ని చూసి సర్పంచ్ రవికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన ఎచ్చెర్ల ఎస్ఐ సత్యనారాయణకు తెలియజేశారు. ఆయనతో పాటు అదనపు ఎస్‌పి విఠలేశ్వరరావు, జెఆర్ పురం సిఐ ఆదాం, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అమ్మాయి వయసు 17, 18 ఏళ్లు ఉంటాయని తెలుస్తోంది. నాలుగు అడుగుల తొమ్మిది అంగుళాల ఎత్తు ఉండొచ్చని పోలీసులు చెప్తున్నారు. నీలం, గులాబీ రంగు చెక్స్ డిజైన్ టాప్, పూల డిజైన్ గల తెలుపు రంగ స్కర్ట్ ధరించింది. ఆమె మెడపై గాయాలున్నట్లు గుర్తించారు. ఇది హత్యా, ఆత్మహత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యువతి వేరే ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి ఆత్మహత్య ఏమైనా చేసుకుందా అనే కోణంలోనూ పోలీసులు విచారణ సాగిస్తున్నారు. మృతదేహం ఆనవాళ్లు బట్టి దీన్ని హత్యగానే స్థానికులు భావిస్తున్నారు. యువతిని హత్యాచారం చేసి వాహనంలో తెచ్చి ఇక్కడ పడేసి ఉండొచ్చన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. యువతి వివరాల కోసం పోలీసులు అన్వేషణ మొదలుపెట్టారు. ఆమె ఫొటోతో ఒక ప్రకటన విడుదల చేశారు. యువతిని ఎవరైనా గుర్తిస్తే తమకు తెలియజేయాలని జెఆర్‌పురం సిఐ ఆదాం ఫోన్ నంబరు 6309990816, ఎచ్చెర్ల ఎస్ఐ సత్యనారయణ ఫోన్ నంబరు 6309990853 నంబర్లకు తెలియజేయాలని పోలీసులు కోరారు. పోస్టుమార్టం కోసం యువతి మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.



యువతి మృతదేహం

మహిళ దారుణ హత్య

- పెద్దపాడులో వైద్యుని ఇంట్లో రక్తపుమడుగులో మహిళ
- సమాచారం తెలుసుకుని జిల్లాకు వచ్చిన డాక్టర్
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం నగరం పెద్దపాడు రోడ్డులోని ఓ ఇంట్లో మహిళ దారుణ హత్యకు గురైంది. విశాఖలో ఉంటున్న విశ్రాంత డాక్టర్ గొల్లంకి జగన్నాథం ఇంట్లో తాళాసు రాజు (35) అనే మహిళ మంగళవారం ఉదయం రక్తమడుగులో విగతజీవిగా కనిపించింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎచ్చెర్ల మండలం పొన్నాడకు చెందిన రాజు పెద్దపాడు రోడ్డులోని వీరన్నషెడ్ దగ్గర ఉన్న డాక్టర్ జగన్నాథం ఇంట్లో పనిమనిషిగా చేరింది. జగన్నాథం కుటుంబం విశాఖపట్నంలో ఉంటుండడంతో చిట్టెమ్మ అనే పనిమనిషితో పాటు అదే ఇంట్లో నివసిస్తున్నారు. మంగళవారం ఉదయం రాజు రక్తపు మడుగులో శవమై కనిపించడంతో మరో పని మనిషి చిట్టెమ్మ విశాఖలో ఉన్న వైద్యుడికి సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న జగన్నాథం కుటుంబ సభ్యులతో శ్రీకాకుళం చేరుకున్నారు. ఘటనపై శ్రీకాకుళం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం డిఎస్‌పి వై.శృతి, సిఐ సన్యాసినాయడు, ఎస్.విజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి డాక్టర్ జగన్నాథం, చిట్టెమ్మతో మాట్లాడారు. తలపై బలమైన గాయాలు ఉండడంతో ఎవరో హత్య చేసి ఉంటారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సేకరించిన వివరాలతో పాటు డాగ్ స్క్వాడ్ వెళ్లిన మార్గాలను బట్టి ఆరా తీస్తున్నారు. స్థానికంగా ఉన్న సిసి కెమెరాలు, ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రాజు కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుడి ఇంటికి చేరుకుని భోరున విలపించారు. ఘటనపై కేసు నమోదు చేశామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



రాజు (ఫైల్)


శ్రీకాకుళం అర్బన్ : జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్


పోలాకి : చిత్రపటాల వద్ద నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్


రణస్థలం : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


కవిటి : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తి

మువ్వన్నెల జెండా రెపరెపలు


టెక్కలి : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్జి తేజచక్రవర్తి


ఆమదాలవలస : బహుమతులను అందజేస్తున్న జడ్జి మణి


టెక్కలి రూరల్ : జెండాను ఎగురవేస్తున్న సోమేశ్వరరావు


మెళియాపుట్టి : అవార్డు అందుకుంటున్న తహశీల్దార్ సరోజిని


జలుమూరు : జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపిపి గోపి


నందిగాం : జెండాను ఎగురవేస్తున్న ఎంపిపి శ్రీరామ్మూర్తి


కోటబొమ్మాళి : జెండాను ఎగురవేస్తున్న ఎంపిపి ఉమామల్లేశ్వరరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశవ్యాప్తంగా నిర్వహించిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో వాడవాడలా ఉత్సాహంగా త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. కలెక్టరేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జెసి ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌ఒ మురళీకృష్ణ, ఎఒ రాజేశ్వరరావులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అలాగే టిడిపి కార్యాలయం వద్ద ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఎగురవేసిన జెండా కార్యాక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి. ఉపాధ్యక్షులు చిట్టి మోహన్, మాదరపు వెంకటేష్ పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయం వద్ద ఎస్‌పి జి.ఆర్.రాధిక, అదనపు ఎస్‌పి విఠలేశ్వర్, వైసిపి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, అంధవరపు సూరిబాబు, మెంటాడ స్వరూప్, మామిడి శ్రీకాంత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన డైమాండ్ పార్కు వద్ద సీనియర్ నాయుడు దాలినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.ఆదినారాయణమూర్తి, అధ్యక్షులు ఎం.హరనాత్‌లు, కోశాధికారి ఎ.కామేశ్వరరావు, కమిటీ సభ్యులు కె.చిన్నారావు జి.భీమారావు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త, వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపాన నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

ఆర్‌టిసి జిల్లా ప్రజారవాణా అధికారి కార్యాలయం ఆవరణలో జిల్లా అధికారి ఎ.విజయ్ కుమార్ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాంధీ మందిరంలో గాంధీ మందిర ప్రతినిధి బృందం జి.ఎస్.రామారావు, జామీ భీమశంకర్, పి.వి.ఎస్.రామ్మోహన రావు, మెట్ట అనంతంభట్లు, కొంక్యాన మురళీధర్, పందిరి అప్పారావు, కొంక్యాన వేణుగోపాల్, మహీబుల్లా ఖాన్, కొమ్ము రమణమూర్తి, తర్లాడ అప్పలనాయుడు, కె.ఎస్.పట్నాయక్, పందిరి ప్రవీణ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

నగరంలోని జాయ్ కిడ్స్ స్కూల్‌లో చిన్నారులు స్వతంత్ర్య సమరయోధుల వేషధారణలో సందడి చేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జామి స్రవంతి కిరణ్ పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు మార్కెట్‌లో ముఠా కళాసీ యూనియన్ ఆధ్వర్యాన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి తిరుపతిరావు, సీనియర్ నాయకులు సూర్య పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

ఎచ్చెర్ల : ట్రిపుల్ ఐటిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ట్రిపుల్ ఐటి డైరెక్టర్ పి.జగదీశ్వరరావు ఎగురవేశారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు ఎరుకోల మురళీమోహనరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వరావు, కోరాడ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, పోలీసు సర్కిల్ కార్యాలయం ఆవరణలో సిఐ ఎస్.ఆదాం, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కిరణ్‌కుమార్, పోలీసు స్టేషన్ వద్ద ఎఎస్‌ఐ లక్ష్మణరావులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఇఒలు ఎ.త్రినాథరావు, బి.లావణ్య పాల్గొన్నారు. అలాగే మండలంలో జె.ఆర్.పురం పంచాయతీ గొల్లపేట ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా వైఎస్‌ఆర్ సేవాదళ్ జోనల్ ఇన్‌ఛార్జి పిన్నింటి గౌరినాయుడు పుస్తకాల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భవిరి రమణ, వైస్ ఎంపిపి రాయిపురెడ్డి బుజ్జి, తిరుపతిరాజు, రాజశేఖర్, గండమాని రమణ పాల్గొన్నారు.

పోలాకి: మండలంలోని మబగాం ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి పి.శ్రీనివాసరావు, మండల పరిషత్ సలహదారులు ముద్దాడ భైరాగినాయుడు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఉషశ్రీ వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం జి.రాజారావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సత్యనారాయణ, ఎస్.ఎల్.పురంలో సర్పంచ్ ప్రతినిధి వై.వెంకటరమణలు జాతీయ జెండాలను ఎగురవేశారు. వైస్ ఎంపిపి కోట అప్పారావు, నాయకకులు కృష్ణారావు, కణితి సత్తిబాబు, ఆర్.త్రినాథరావు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ, చిన్నకర్రివానిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే బెందాళం అశోక్, లండారిపుట్టుగ సచివాలయం వద్ద ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎఎంసి కార్యాలయం వద్ద చైర్మన్ బాబూరావు, వైస్ చైర్మన్ నీలయ్య, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి కడియాల పద్మ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శేఖర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ కె.రాము జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే చిన్నకర్రివానిపాలెం పాఠశాల వద్ద నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

నందిగాం : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వై.వి.పద్మావతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పాఠశాల చైర్మన్ ఎస్.చిన్నారావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జె.రమణమ్మ, పెద్దతామరపల్లి పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు బి.శంకరరావు, నందిగాం పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరావు, ప్రతాప్ విశ్వనాథపురంలో ఎపి రైతు సంఘం గ్రామ కార్యదర్శి బమ్మిడి కామరాజులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎపి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన సాంబమూర్తి, పి.బాలరాజు, కె.వల్లభరావు, జె.రాజేష్, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఆహ్వానం లేదు : చైర్మన్

నౌపడ : సంతబొమ్మాళి మండలం హెచ్.ఎన్.పేట వైసిపి కార్యాలయం వద్ద జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వద్ద పిలకా బృందాదేవి, యామాలపేటలో సర్పంచ్ ముదిలి సంజీవ్, భావనపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, నౌపడ టిడిపి కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ విష్ణుమూర్తిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రణస్థలం రూరల్ : మండలంలోని బంటుపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ నడుకుదిటి రజని, ఎన్‌ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వద్ద ఎన్‌సిసి శ్రీకాకుళం జిల్లా యూనిట్ హెడ్ కల్నల్ బెనర్జీ, వేల్పురాయిలో సర్పంచ్ బాలి శ్రీను, అర్జునవలసలో సర్పంచ్ మీసాల లక్ష్మి, సంచాంలో సర్పంచ్ రెడ్డి సూర్య కాంతం, దేవరాపల్లిలో సర్పంచ్ మీసాల సరస్వతి, తిరుపతిపాలెంలో సర్పంచ్ ఆకుల రవికుమార్, నెలివాడలో సర్పంచ్ పతివాడ శ్రీరామ్మూర్తి, పతివాడపాలెంలో సర్పంచ్ రెడ్డి విశ్వేశ్వరరావు, కోష్టలో సర్పంచ్ పిసిని హరి, కొండములగాంలో సర్పంచ్ గొర్లె మంజుల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

స్థానిక ప్రభుత్వ కళాశాల వద్ద నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రిన్సిపాల్ తనను ఆహ్వానించలేదని చైర్మన్ ప్రగడ ఈశ్వరరావు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

మెళియాపుట్టి : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.సరోజని, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ టి.రాజేష్, మెళియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ వైకుంఠరావు, ఎస్‌కెకె జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఎస్.దయానంద్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ పరిధిలో ఉత్తమ అధికారుగా స్థానిక తహశీల్దార్ పి.సరోజని, ఎపిఒ రవి, పరశురాపురం కార్యదర్శి శివాజీ, విఎఎ దుక్కు శరత్‌కుమార్‌రెడ్డి పిఒ కల్పనాకుమారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

టెక్కలి రూరల్ : టెక్కలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే డిఎస్‌పి కార్యాలయం వద్ద డిఎస్‌పి బాలచంద్రా రెడ్డి, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ సూర్య చంద్రమౌళి, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కోట ప్రకాశరావు, పశు సంవర్ధక శాఖ కార్యాలయం వద్ద డిడి జయరాజు, మండల పరిషత్ కార్యాలయం వద్ద నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, టెక్కలి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొండెలి సుజాత, బన్నువాడలో రైతు సంఘం తరపున బగాది వాసుదేవరావు, తెప్పల లక్ష్మణరావు, రావివలస పంచాయతీ కార్యాలయం వద్ద సర్లాన బాలకృష్ణ, కె.కొత్తూరులో శంకరరావు, పోలవలరంలో గురువెల్లి బాలకృష్ణ, తిర్లంగిలో సనపల మౌనజ, ఆదిఆంధ్రావీధి ప్రాథమిక పాఠశాలలో సిపిఎం నాయకులు కొల్లి ఎల్లయ్యలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

లావేరు : మండల పరిషత్ కార్యాలం వద్ద ఎంపిపి ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సాధు దిలీప్ చక్రవర్తి, పోలీస్ స్టేషన్ వద్ద ఎఎస్ఐ ప్రసాద్, మురపాక కెజిబివి వద్ద చైర్‌పర్సన్ రాధలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, ఎంపిడిఒ కె.సురేష్‌కుమార్, వైస్ ఎంపిపి లుకలాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే లావేరు శాఖాగ్రంథాలయం ఆధ్వర్యాన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, ఎ.గడ్డియ్య పాల్గొన్నారు.

గుజరాతీపేట : నగరంలోని పి.ఎన్.కాలనీలో ఉన్న మెహర్ విద్యాలయంలో నిర్వహించిన స్వతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా డాక్టర్ నికు అప్పన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బరాటం లక్ష్మణరావు, డి.వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ వి.కామేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.చక్రవర్తి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద విద్యా కమిటీ చైర్మన్ వడమ శ్రీను, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం.గోవింద్, శాఖాగ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి టి.ఇందిరలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులో ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి సవర సావిత్రి, ఆనంత్‌కుమార్, మండల సర్వేయర్ రమణయ్య, సర్పంచ్ పి.కృష్ణవేణి, ప్రతినిధి ఆనందరావు, కలమట సాగర్ పాల్గొన్నారు.

జలుమూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి వాన గోపి, తహశీల్దార్ కార్యాలయం వద్ద జెడ్‌పిటిసి మెండ విజయశాంతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపిపిలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, ఎంపిడిఒ ఎల్.వి.అప్పారావు, తహశీల్దార్ పి.శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : కోర్టు ఆవరణలో సివిల్ జడ్జి ఎస్.మణి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్.గణపతిరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, రవీంద్ర భారతి పాఠశాల వద్ద వైద్యులు చాపర సుధాకర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వై.కృష్ణ, వెదుళ్లవలస ఉన్నత పాఠశాల వద్ద సర్పంచ్ చిలకలపల్లి సురేష్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి, న్యాయవాదులు చాపర సుధాకర్, బొడ్డేపల్లి మోహనరావు పాల్గొన్నారు. మండలంలోని అక్కులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్పులు సాధించిన వాడాడ శైలజకు స్పెషల్ కాంట్రాక్టర్ పేడాడ వెంకట సూర్యనారాయణ రూ.5 వేలు తన తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయులు పేడాడ ప్రకాశరావు చేతుల మీదగా అందజేశారు.

ఉత్తమ ఎంఐఎస్ కో-ఆర్డినేటర్‌గా రమణారావు

మండలంలోని ఎంఆర్‌సిలో పనిచేస్తున్న ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ఎం.వి.రమణారావు జిల్లా ఉత్తమ ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్షా అభియాన్‌లో ఎడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రోణంకి జయప్రకాష్ మంగళవారం ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తనపై ఎంతో బాధ్యతను పెంచిందన్నారు. తోటి ఉద్యోగులు రమణారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

వజ్రపుకొత్తూరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అప్పలస్వామి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఉప్పరపల్లి నేలవేణి, ఉదయ్ కుమార్, పిఎసిఎస్ వద్ద వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, గోవిందపురం సచివాలయం వద్ద సర్పంచ్ రమ్య, అమలపాడు సచివాలయంలో సర్పంచ్ దున్న రత్నం బాలరాజు, బాతుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ బత్తిని సృజన, సైనూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అట్టాడ గోవిందరావు, రేయిపాడు సచివాలయం వద్ద సర్పంచ్ బచ్చుల ధర్మారావు, కొండవురు సర్పంచ్ భాస్కరరావు, పల్లివురు సర్పంచ్ మామిడి భాస్కరరావు, నగరంపల్లిలో సర్పంచ్ దువ్వాడ పద్మావతిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గోవిందపురం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 500 పైగా మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి, ప్రతినిధి శ్రీనివాసరావు, సర్పంచ్ పాలిన రమ్య, ప్రతినిధి చిరంజీవి తమ సొంత నిధులతో నగదు పురస్కారాలు అందజేశారు.

మండలంలోని నగరంపల్లిలో సిపిఎం సీనియర్ నాయకులు బమ్మిడి శ్రీరాములు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎన్.మోహనరావు, రైతు సంఘం నాయకులు టి.భాస్కరరావు, బి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.భానుమతి, భాస్కరరావు, పిఎన్ఎం నాయకులు నెయ్యల చంద్రయ్య, నెయ్యల సింహాచలం, మహిళా సంఘం నాయకులు, ఎన్.ఈశ్వరమ్మ, టి.లక్ష్మి, బి.లక్ష్మి, టి.నిర్మల, భవన నిర్మాణ సంఘం నాయకులు ఎస్.మల్లేష్, సింగారి ఆదినారాయణ, బమ్మిడి లక్ష్మీపతి, ఎస్.పారమ్మ, లోలాక్షి, పీర్ల సింహాచలం పాల్గొన్నారు.

పలాస : పలాస కోర్టు ఆవరణలో ఇన్‌ఛార్జి సివిల్ జడ్జి బేజా చక్రవర్తి, టిడిపి కార్యాలయంలో వద్ద మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీ, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బల్ల గిరిబాబు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఉంగ ప్రవీణ, కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద సిఐ శ్రీనివాసరావు, పద్మనాభపురం కాలనీ పాఠశాలలో వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని బ్రాహ్మణతర్ల బజార్ వీధిలో, పలాస పిఎసిఎస్ కార్యాలయం, కాశీబుగ్గ డిసిసిబి బ్యాంకు వద్ద పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జూనియర్ కళాశాల, కాశీబుగ్గ సూర్యతేజ కళాశాల, విద్యావాహిని కళాశాల, కాశీబుగ్గ లక్కీ షాపింగ్ మాల్ వద్ద స్వతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యాక్రమాల్లో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, గాలి కృష్ణారావు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, యుటిఎఫ్ నాయకులు లఖినాన డిల్లీశ్వరరావు, బి.ఓంకార్ పాల్గొన్నారు. పిసిఎంఎ కార్యాలయం వద్ద పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమేష్‌నాయుడు, ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, సత్యం, వెలుగు ఎపిఎం మల్లేశ్వరరావు, కె.వి.శివకృష్ణ, పి.రమాకాంత్ పాల్గొన్నారు.

బూర్జ : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కె.దీప, తహశీల్దార్ కార్యాలయం వద్ద జెడ్‌పిటిసి బి.రామారావు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యాక్రమాల్లో తహశీల్దార్ ఎస్.రమణారావు, ఎంపిడిఒ రవీంద్రబాబు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయం వద్ద జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి బోర పుష్ప, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ ఈశ్వర్ చంద్రప్రసాద్, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒ అప్పారావు, జనసేన కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, స్వర్ణభారతి విద్యా సంస్థల వద్ద చైర్మన్ చాటల తులసీదాస్‌రెడ్డి, శాంతి నికేతన్ విద్యా సంస్థల వద్ద చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, జ్ఞానభారతి విద్యాససంస్థల వద్ద కార్యదర్శి జోహర్‌ఖాన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జ్ఞానభారతి స్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా సిఐ ఈశ్వర్ చంద్ర ప్రసాద్, టౌన్ ఎస్ఐ గోవిందరావు పాల్గొన్నారు. ఎల్లం ఆలయం వద్ద రైతు కులం ఆధ్వర్యాన స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

సంతబొమ్మాళి : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జె.చలమయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎఎస్ఐ సుందరరావు, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ కెల్లి జగన్నాయకులు, నరసాపురం సచివాలయం వద్ద సర్పంచ్ దుక్క భూషణరెడ్డి, గోవిందపురం సచివాలయం వద్ద సర్పంచ్ రెయ్య రామిరెడ్డి, రుంకు హనుమంతుపురం సచివాలయం వద్ద సర్పంచ్‌లు జోగి రాములమ్మ, ఎన్ని మన్మథరావు, పాలతలగాం సచివాలయం వద్ద సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, సూరాడవానిపేట తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సూరాడ జోగారావు, పాత మేఘవరంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సిరిగిడి లక్ష్మి, మేఘవరం సచివాలయం వద్ద సర్పంచ్ పరపటి సునీతరెడ్డి, మలగాం సచివాలయం వద్ద సర్పంచ్ ప్రతినిధి సూరాడ వెంకటేష్, బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీషర్ డాక్టర్ పి.అవనిలు జెండాను ఎగరవేశారు.

టెక్కలి : కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్ తేజచక్రవర్తి మళ్ల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ, ఆదర్శ పాఠశాల వద్ద నౌపడా సింహచలం, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద పిఒ పి.శోభారాణి, టెక్కలి ఉపఖజానా శాఖ కార్యాలయం వద్ద ఎటిఒ రామకృష్ణ, టెక్కలిశాఖ గ్రంథాలయంలో విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగి తమిరె వైకుంఠరావు, టిడిపి కార్యాలయం వద్ద వద్ద మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి, జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, దళిత హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యడ్ల గోపి, పేడాడ విద్యాసంస్థల వద్ద ఇజ్జువరం సర్పంచ్ రోణంకి లావణ్య, రవీంద్రభారతి పాఠశాల వద్ద డీన్ నాగరాజు, ఓక్లాండ్ అంతర్జాతీయ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ మళ్లా మధులత, బిఎస్‌జెఆర్ డిగ్రీ కళాశాల వద్ద కరస్పాడెంట్ డాక్టర్ కోత మురళీధర్ జాతీయ జెండాలను ఆవిష్కరించాడుఉ.

కోటబొమ్మాళి : కోర్టు ఆవరణలో సివిల్ జడ్జి డి.భరణి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి వెంకటరావు, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒలు ఎస్.ఎల్.వి.ప్రతాప్, సంపతిరావు హేమసుందరరాజులు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ షేక్‌మహ్మద్ ఆలీ, కోటబొమ్మాళి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, పిఎసిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్షులు బాడాన మురళి, కోటబొమ్మాళి ప్రాంతీయ పశువుల ఆస్పత్రి వద్ద పశువైద్యాధికారి లఖినేని కిరణ్‌కుమార్, పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మందా లోకనాథం, అసుపత్రిలో చీపుర్లపాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నేతింటి అప్పలస్వామి, మండల విప్ బొడ్డు అప్పన్న జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఫణీంద్రకుమార్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

పొందూరు: పొందూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి బి.జోత్స్న, తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి వెంకటేష్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కిల్లి ఉషారాణి, పిఎసిఎస్ వద్ద అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి కార్యాలయం వద్ద చైర్మన్ బాడాన సునీల్ కుమార్, ఎఫ్‌కెకె సంఘం వద్ద అధ్యక్షుడు జి.కామేశ్వరప్రసాద్, ఎపి మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్, లోలుగు కెజిబివి వద్ద ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద డాక్టర్ డి.రామారావు, పొందూరు మేజర్ పంచాయతీ వద్ద సర్పంచ్ రేగడి లక్ష్మిలు జాతీయ జెండాను ఎగురవేశారు.

జి.సిగడాం : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.వేణు గోపాలరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మీసాల సత్యవతి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ చామంతుల రామారావు, మోడల్ స్కూల్, కెజిబివి, ఎంపిపి, సచివాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలతో జెండాను ఎగరవేశారు.

పర్లాకిమిడి : పర్లాకిమిడిలో సిపిఎం కార్యాలయం వద్ద జిల్లా కమిటీ సభ్యులు ముచ్చి బంగారు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మహిత మిషాల్, పర్లాకిమిడి పట్టణ బాధ్యులు డి.వెంకటరావు, చలపతిరావు, శ్రీను బెహరా, లోకేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్‌ఎపి కార్యాలయం వద్ద వంశధార పాఠఘర్ వద్ద జెండాను ఆవిష్కరించారు. అలాగే కాశీనగర్ శ్రీరాం డిగ్రీ, జూనియర్ కళాశాలల వద్ద, వారణాసి ప్రభుత్వ హైస్కూల్ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ యువసేన సంఘం ఆధ్వర్యాన వారు కాశీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు.

'ప్రజాశక్తి' కార్యాలయంలో...

ఎచ్చెర్ల : మండలంలోని కుశాలపురం పంచాయతీ పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. డెస్క్ ఇన్‌ఛార్జి జి.లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎడిషన్ మేనేజర్ పి.కామినాయుడు, సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎ.సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీకాకుళం : బహుమతులను అందజేస్తున్న మెహర్ స్కూల్ యాజమాన్యం


వజ్రపుకొత్తూరు : నగదు అందజేస్తున్న శ్రావణి, రమ్య


ఇచ్ఛాపురం : కవాతు నిర్వహిస్తున్న 'జ్ఞానభారతి' విద్యార్థులు


రణస్థలం రూరల్ : విన్యాసాలను తిలకిస్తున్న 'ఎన్‌ఇఆర్'


సంతబొమ్మాళి : జెండాను ఎగురవేస్తున్న జగన్నాయకులు


పొందూరు : జెండాను ఎగురవేస్తున్న ఎంపిపి ఉషారాణి


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శ్రామిక మహిళా సదస్సును శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం సదస్సులో సుబ్బరావమ్మ మాట్లాడారు. శ్రామిక మహిళలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకూ పనిభారం పెంచుతున్నాయని చెప్పారు. వారికి ఏ విధమైన కార్మిక చట్టాలూ అమలు చేయకుండా, అతి తక్కువ వేతనాలతో శ్రమను దోచుకుంటున్నాయని విమర్శించారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన పథకం, విఒఎలతో పాటు అనేక పథకాల్లో, షాపులు, పలు పరిశ్రమల్లో మహిళా కార్మికులు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. అనేక పరిశ్రమల్లో, పనుల్లో సమాన వేతన చట్టం అమలు చేయడం లేదన్నారు. మహిళలు వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సు అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కో-కన్వీనర్ ఎ.మహాలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు టి.దమయంతి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం కార్యదర్శి బి.ఉత్తర, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

స్పందించిన దాతలు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

కవిటి: సొంతలాభం కొంతమానుకుని పొరుగు వాడికి సాయపడవోయి.. అన్న గురజాడ కవితకు చిరునామాగా పలువురు దాతలు నిలుస్తున్నారు. 'చిన్ని గుండెకు పెద్ద కష్టం' అంటూ మంగళవారం 'ప్రజాశక్తి'లో వచ్చిన కథనానికి దాతల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పాపకు కొండంత అండగా మేమున్నామంటూ చిన్నా, పెద్ద తేడా లేకుండా తమకు తోచిన సాయం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు దాతల నుంచి తనకు రూ.1.30 లక్షలు అందినట్టు పాప తండ్రి చిరంజీవి తెలిపారు. మండలంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థలు, మరికొంత మంది దాతలు సాయం అందిస్తామని చెప్పినట్టు చిరంజీవి తెలిపారు. ముఖ్యంగా ఆపద సమయంలో అండగా నిలిచిన 'ప్రజాశక్తి'కి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.


నగదును అందజేస్తున్న ఉపాధ్యాయులు నీరజ

భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- పొందూరు

స్వతంత్ర సమరయోధులు, దేశభక్తుల విగ్రహాల ఏర్పాటుకు రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు అన్నారు. పట్టణంలోని ఎఎఫ్‌కెకె సంఘం సమీపంలో స్వతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. పట్టణంలో పలువురు యువకులు ఏర్పాటు చేసిన ఈ విగ్రహంపై వివాదం నెలకొనడంతో విగ్రహావిష్కరణ పలుమార్లు వాయిదా పడింది. ఎట్టకేలకు పలు అవాంతరాలను దాటుకొని విగ్రహావిష్కరణకు నోచుకోవడంతో పట్టణంలోని యువత, ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆర్‌టిఐ కార్యకర్త రాజేష్, జెస్‌పి మండల అధ్యక్షుడు యలకల రమణ పాల్గొన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రామ్మోహనరావు

దేశభక్తిని చాటిచెప్పాయి



కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు రంజింపజేశాయని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. ఇటువంటి తృత్యాలతో, గీతాలతో మనలో దేశభక్తి ప్రజ్వలిస్తుందని అన్నారు. మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తృత్యాలు చేసిన విద్యార్థులను, తృత్య దర్శకులను ఈ సందర్భంగా అభినందించారు. స్థానిక బాపూజీ కళామందిర్‌లో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు విద్యాశాఖ ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ సాంస్కృతిక ప్రదర్శనలను ఆద్యంతం తిలకించారు. తొలుత శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు స్వాగతం.. సుస్వాగతం గీతానికి చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

జయతు జయతు భారతం గీతానికి ఆర్‌సిఎం లయోలా పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, అలాగే ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు, శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నృత్యంచిన భరత ఖండమే నాదేశం గీతాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. శ్రీసాయి విద్యామందిర్ విద్యార్థులు వందేమాతరం.. మనదే ఈతరం గీతానికి చేసిన నృత్యం, జిల్లా ఖజానాశాఖ ఉప సంచాలకులు సిహెచ్. రవికుమార్ ఆలపించిన తేనెల తేటల మాటలతో దేశభక్తి గీతం, విశాఖ నేవీ స్కూల్ విద్యార్థిని సంఘటనం ఒక యజ్ఞం గీతానికి అపర్ణ చేసిన నృత్యం ప్రేక్షకులను అబ్బురపరచాయి. టిపిఎంహెచ్ స్కూల్ విద్యార్థులు శివానీ...భవానీ గీతానికి చేసిన నృత్యం, 4వ తరగతి విద్యార్థిని వెన్య ఆలపించిన భగవద్గీతలోని 16వ శ్లోకం, తేనెల తేటల మాటలతో దేశభక్తి గీతం, టిపిఎంహెచ్



నృత్య కళాకారులతో కలెక్టర్, జెసి

స్కూల్ విద్యార్థుల శ్రీకాకుళం వైభవం, ఆర్‌సిఎం లయోలా స్కూల్ విద్యార్థుల భో.శంభో.. శివ శంభో నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నృత్యాలు చేసిన వివిధ పాఠశాలల విద్యార్థులకు, నృత్య దర్శకులకు సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కలిసి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, మెప్మా, గృహ నిర్మాణశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.కిరణ్‌కుమార్, ఎన్.గణపతి, డాక్టర్ డి.వి.విద్యాసాగర్, ముఖ్య ప్రణాళిక అధికారి వి.ఎస్.ఎస్.లక్ష్మీప్రసన్న, సెట్‌శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.వి.ప్రసాదరావు, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బి.ఎం.సింగ్ పాల్గొన్నారు.

నేటి నుంచి 'యుపిఐ' సేవలు

కోటబొమ్మాళి: మండలంలోని 27 గ్రామ సచివాలయాల్లో బుధవారం నుంచి యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ఆధారిత లావాదేవీలు చేపడుతున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావులతో కలిసి యుపీఐ ఆధారిత చెల్లింపులు విధానాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సులభమైన డిజిటల్ చెల్లింపులను నిర్ధారించే ప్రయత్నంలో ప్రభుత్వం వార్డు, గ్రామ సచివాలయాల్లో యుపిఐ ఆధారిత లావాదేవీలను ప్రారంభించిందని తెలిపారు. ఈ కొత్త చెల్లింపుల వ్యవస్థ తక్షణ, సురక్షిమైన కాంటాక్ట్‌లెస్ చెల్లింపులను నిర్ధారిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల బూత్ కమిటీ ఇన్‌ఛార్జి సింగుపురం వినోద్, ఎంపిటిసి పంకు లక్ష్మీరాము పాల్గొన్నారు.



ఓటర్ల సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్ ప్రసాద్

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి- పొందూరు

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న డోర్ టూ డోర్ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరించే బిఎల్‌ఒలపై చర్యలు తప్పవని తహశీల్దార్ వై.వి.ప్రసాద్ అన్నారు. మండలంలోని గోకర్ణపల్లిలో డోర్ టూ డోర్ సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకూ 15 శాతం కూడా పూర్తిచేయని బిఎల్‌ఒలు ఉన్నారని అన్నారు. మండలంలోని లోలుగు బూత్ నంబరు 92 బిఎల్‌ఒకు షోకాజ్ నోటీస్ జారీ చేశామని తెలిపారు. గోకర్ణపల్లిలోని 159వ బిఎల్‌ఒ కూడా 15 శాతం సర్వే కూడా పూర్తి చేయాలేదని అన్నారు. సర్వేను వేగవంతం చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

'ఎంజిఆర్' ఆర్థికసాయం

పాతపట్నం : మండలంలోని పెద్దసిది, రొంపివలస, కొరసవాడ జిల్లా పరిషత్ పాఠశాలలకు, తామర, రౌతులక్ష్మీపురం మండల పరిషత్ పాఠశాలల అభివృద్ధికి టిడిపి నాయకులు, పారిశ్రామిక వేత్త మామిడి గోవిందరావు రూ.50 వేలు అందజేశారు. మంగళవారం ఎంజిఆర్ తనయుడు డాక్టర్ సాయి గణేష్ అనుచరుల ద్వారా అందించారు. అలాగే గత పదేళ్లుగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, పాఠశాలలకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.

గడప గడపకూ పథకాలు

టెక్కలి రూరల్ : గడపగడపకూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని నియోజకవర్గ సమన్వయకర్త, జెడ్‌పిటిసి దువ్వాడ వాణి అన్నారు. మండలంలో తిర్లంగి గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి ఆట్ల సరోజినమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు సత్తారు సత్యం, మండల సచివాలయం కన్వీనర్ సిగిలిపల్లి మోహనరావు, సర్పంచ్ సనపల మౌనజ, ప్రతినిధి కృష్ణంరాజు, ఎంపిటిసి ప్రతినిధి ఉదయం, బలస పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ఇచ్ఛాపురం : స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యాన బిసి బాలురు హాస్టల్ విద్యార్థులకు పరుపులు, దుప్పట్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సప్పటి రోహిత్, సెక్రటరీ మాచర్ల రాజకుమార్, అసిస్టెంట్ గవర్నర్ పైడిశెట్టి దినేష్, మాటూరు నవీన్‌కుమార్, శ్యామ్‌గోపాలరావు, గోపి చౌదరి, నవీన్ చౌదరి, డాక్టర్ వెధవ్యాస్, వల్లంపటి సురేష్‌కుమార్, పాక తులసీదాస్, బత్తుల షణ్ముఖరావు, కృష్ణారావు, బోయిన వెంకటరావు, ఎం.జి.రామన్, రామారావు, హాస్టల్ ఇన్‌ఛార్జి రవికుమార్ పాల్గొన్నారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

మూడేళ్ల కాలపరిమితిని రద్దు చేయాలి

ప్రజాశక్తి- లావేరు

వెలుగు సంస్థలో పనిచేస్తున్న విఒఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మూడేళ్ల కాల పరిమితిని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలంలోని అదపాక మార్కెట్ యార్డులో ఎచ్చెర్ల క్లస్టర్ సమావేశం మంగళవారం నిర్వహించారు. విఒఎలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. సిబిఒహెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. గ్రూప్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని రకాల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.వయసు పైబడిన, అనారోగ్యంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు విఒఎలుగా అవకాశం కల్పించాలన్నారు. జెండర్, వయసు, చదువు



మాట్లాడుతున్న మహాలక్ష్మి

పేరుతో తొలగింపులు ఆపాలన్నారు. సమావేశంలో విఒఎల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.ధనలక్ష్మి, అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.అశిరినాయుడు, ఎం.జగన్, కె.సంతు, కె.జయలక్ష్మి, కె.మీనాక్షి, ఎం.ఉష, కె.సరిత పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి రవికాంత్

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రతిఒక్కరూ సరియైన సమయంలో సరైన నియమాలు పాటించడం, పౌష్టికాహారం తీసుకుంటే గుండె జబ్బులను నివారించవచ్చునని గుండె వ్యాధి నిపుణులు, అపోలో ఆస్పత్రి డాక్టర్ తెలికిచెర్ల రవికాంత్ అన్నారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పూజారిపేట రోడ్డులో ఉన్న ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు ఆధ్వర్యాన మంగళవారం ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా మెడికల్ ఇన్‌ఛార్జి డాక్టర్ పి.తాతయ్యలు పర్యవేక్షణలో 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇసిజితో పాటు 2-డి ఎకో, రక్త పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి.సుభాష్‌చంద్ర, సాయి సంస్థల జిల్లా జాయింట్ యూత్ కో-ఆర్డినేటర్ సాయికృష్ణ. బి.జోనల్ యూత్ ఇన్‌ఛార్జి పవన్, సమితి కన్వీనర్ కెకానావదానులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు

రణస్థలం రూరల్: మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు కషాయం ద్వారా నివారణకు చర్యలు చేపట్టవచ్చని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌ఛార్జి గంట్యాడ ఏసుబాబు అన్నారు. మండలం రావాడలో సామూహికంగా అగ్నాస్త్రం 50 లీటర్ల వంగతోట 0.58 సెంట్లకు మంగళవారం తయారు చేశారు. దీనివల్ల కాండంతో పురుగులు ఉపయోగపడుతుందని, మొక్కజొన్న, బెండ వంగ కాండంతో పురుగు ఏ పంటకైనా ఈ కషాయం తయారు చేసుకోవచ్చని రైతులకు వివరించారు. ఎకరా కావాల్సిన పరికరాలు పచ్చిమిర్చి కేజీ, వెల్లుల్లి అర కేజీ, పొగాకు కేజీ, వేపాకుల ముద్ద 10 కేజీలు, ఆవు మూత్రం 20 లీటర్ల చొప్పున ఈ పరికరాలను తయారు చేసుకొని ఒక కుండలో వేసి ఉడకపెట్టి మూడు పొంగులు వచ్చిన తర్వాత దించేయాలన్నారు. ఈ విధంగా తయారైన కషాయాన్ని స్ప్రేయర్ కి అర లీటర్ చొప్పున వేసుకొని పంటపై పిచికారీ చేయాలన్నారు.

వీల్‌చైర్లు వితరణ

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ద్వారకానగర్‌లో ఉన్న ఖ్యాతి ఫౌండేషన్ వృద్ధ జనాశ్రమానికి రెండు చక్రాల కుర్చీలను స్వచ్ఛంద సంస్థలు స్టార్ వాకర్స్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు నిర్వాహకులకు మంగళవారం అందజేశారు. నిత్యసేవలు చేస్తున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వృద్ధులకు అవసరమైన కుర్చీలను, ఫలాలను అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్ ఫౌండేషన్ అధ్యక్షులు సత్యసాయి, జాడ సాయి, సెక్రటరీ కె.శివ, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పొడుగు చరణ్, మధు, లయన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, జెసిఐ గ్రీన్ సిటీ అధ్యక్షులు మణిశర్మ, చేయుత, మేమున్నాం అధ్యక్షులు వైశ్యరాజు. వెంకట లక్ష్మి, మదర్స్ లవ్ అధ్యక్షులు సుప్రజ రౌత్, అనిల్ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

ప్రతిభకు ప్రోత్సాహం

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని కుసుంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 సంవత్సరానికి పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు దాటిన మొదటి ఐదుగురు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బత్తిని పార్వతమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు గోపాలరావు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. మాతృమూర్తి యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కీలు నితిన్, సాగర్ సాహు, సూరి లలిత, తమాడ చిరు, కంబే వినయ్ లకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదును అందించారు. తిరుపతికి చెందిన మోహన్ సాకిబండ (ఎన్‌ఆర్‌ఐ) ఆర్థికసాయంతో పాఠశాలకు రూ.20 వేలు విలువ చేసే ల్యాప్ ట్యాప్, ల్యాప్ ట్యాప్ బ్యాటరీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊర్మిళ, ఎంపిటిసి పద్మ, ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కుమార్, సురేష్, నాగు, చలపతి, గోపాల్ పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికకు సహకరించాలి

నందిగాం: ప్రశాంతి ఎన్నికల జరిగే విధంగా రెండు గ్రూపుల వారు సహకరించాలని టెక్కలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూర్య చంద్ర మౌళి అన్నారు. ఈ మేరకు మండలంలోని అన్నాపురం మంగళవారం పర్యటించి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 19న పంచాయతీ ఎన్నికల నిర్వహిస్తున్న దృష్ట్యా ఇరు ఇరు గ్రూపుల వారు సంయమనం పాటించి ప్రశాంత ఎన్నికలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్ అమీర్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.